ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది :25.05.2026 సమయం :18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

2. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి 13 వేల 600 కోట్ల రూపాయల రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు, ఐఆర్ఎఫ్‌సీతో హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

3. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం , త్రాగునీటి అం శాలపై హైదరాబాద్‌లో తెలంగాణ, కర్ణాటక నీటి పారుదల శాఖా మంత్రులు ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది.

4. రాష్ట్రంలో అతి తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**రేవంత్ రెడ్డి**

తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈరోజు సచివాలయంలో మహిళా వారోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా బటన్ నొక్కి వర్చువల్ గా 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు

పెట్టుబడి పెట్టి.. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

బైట్ - రేవంత్ రెడ్డి

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ తో పాటు.. పలువురు ప్రజా ప్రతినిధులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డెస్క్

**మెట్రో**

హైదరాబాద్ మెట్రోకు సంబంధించి 13 వేల 600 కోట్ల రూపాయల రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు ఐఆర్ఎఫ్‌సీతో హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె , తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఢిల్లీలో ఒప్పంద పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల పద్ధతిలో రుణ సౌకర్యం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ… దేశ ఆర్థిక వృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని , నగర వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా మెట్రో కనెక్టివిటీ విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

డెస్క్

**జలాల వినియోగం**

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం , తాగునీటి అవసరాలపై హైదరాబాద్‌లోని సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కర్ణాటక చిన్న నీటి పారుదల, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి

బోసు రాజులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జీ. చిన్నారెడ్డి , రాయచూరు ఎంపీ జీ. కుమార్ నాయక్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి సహా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కృష్ణానదిపై ప్రతిపాదిత బ్యారేజీల నిర్మాణం , సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులపై సాంకేతిక అంశాలను విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

డెస్క్

**మంత్రి వివేక్**

రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి భరోసా ఇచ్చారు. మంచిర్యాల జిల్లా, చెన్నూరులో మంత్రి ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ ... వివేక్ వెంకటస్వామి**

**పిటిసి, మంచిర్యాల**

**జూపల్లి కృష్ణారావు**

ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పలు రైస్ మిల్లులను సందర్శించి వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**బీజేపీ**

తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రా మచందర్ రావు అన్నారు. “రైతు గోస - బీజేపీ భరోసా” యాత్రలో భాగంగా పరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతులతో సమావేశమై మాట్లాడారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక

రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని , రైతులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

డెస్క్

**కొండా సురేఖ**

రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజంతో పాటు ఎకో టూరిజాన్ని సమాంతరంగా ప్రోత్సహిస్తోందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా నిర్మించిన జిల్లా అటవీ కార్యాలయం, ఫారెస్టు రేంజర్ కార్యాలయం, అమృత వనం, హారితద్వారం ఫారెస్టు పార్కులను మంత్రి దామోదర్ రాజనర్సింహాతో కలిసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ...

బైట్ ... కొండా సురేఖ

పిటిసి, సంగారెడ్డి

**వాతావరణం**

తెలంగాణలో ఎండల తీవ్రత మరింత పెరిగిపోయింది. తీవ్ర వడగాల్పులకు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. అతి తీవ్ర స్థాయిలో వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంటూ రెడ్ అలర్ట్ జారీ చేసిందిరెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల్లో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. మరో 8 జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు వీచే వీలుంది. వీటిలో కుమురంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ ఉన్నాయి. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగామ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డెస్క్

**గవర్నర్**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఈరోజు హైదరాబాద్, లోక్ భవన్ లో గవర్నర్ శుభ ప్రతాప్ శుక్లాను కలిశారు. పలు అంశాలపై గవర్నర్ తో చర్చించారు. అంతకుముందు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిశోర్, ఎంసీఆర్ హెచ్ఆర్డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి, కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణి పాల్గొన్నారు.

డెస్క్

**ఆది**

రాష్ట్రంలో పండిన ధాన్యమంతా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేశారు. లారీల కొరత వల్ల ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ. .. లారీల కొరత సమస్యను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇసుక లారీలు , ట్రాక్టర్లను కూడా ధాన్యం తరలింపు కోసం వాడుతున్నామని , ఈలోపు వర్షం పడి ధాన్యం తడిసినా.. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

డెస్క్

**మహబూబ్ నగర్ కలెక్టర్**

మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోషణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ...

Byte: కలెక్టర్

పిటిసి, మహబూబ్ నగర్

**సుదర్శన్ రెడ్డి**

ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో మండల మహిళా సమాఖ్యలకు కేటాయించిన 18 ఆర్టీసీ అద్దె బస్సులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సోలార్ ప్లాంట్లు , పెట్రోల్ బంకులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను వారికి అప్పగిస్తోందని తెలిపారు.

పిటిసి, కామారెడ్డి

**కరీంనగర్ నగర మేయర్**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కార్యక్రమాన్ని కరీంనగర్ లోని, కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ... మెప్మా విభాగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి నగర పాలక సంస్థ ముందుంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక , సామాజిక అభివృద్ధికి నగర పాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేసే దిశగా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

పిటిసి, కరీంనగర్

**కలెక్టర్**

మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మొదటి రోజు మహిళా వారోత్సవాల్లో మొదటి రోజు న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమాలను జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. జిల్లాలో నిర్వహించిన పోషకాహార అవగాహన కార్యక్రమాలు, వంటల పోటీలు, గర్భిణీల ఆరోగ్య పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

పిటిసి, వరంగల్

**హన్మకొండ కలెక్టర్**

గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకునే విధంగా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని పోషణ మేళా, వంటల పోటీ , గర్భిణులకు రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ... జిల్లా మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

**పిటిసి, వరంగల్**